శ్రీమన్నారాయణ రామానుజ యతిభ్యోనమ :



జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమి (జీవా)

జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, వేద విశ్వ విద్యాలయము

శ్రీరామనగరము, ముచ్చింతల్ గ్రామం, శంషాబాద్ మండలము, రంగారెడ్డి జిల్లా.

ఫోన్ : 9666646377, 9346262189, 9553549971, 9553549972



శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనములతో నిర్వహించు వేద పరీక్షలు- 2015

అభ్యర్థన పత్రము

అభ్యర్థి పూర్తి పేరు :

తండ్రి గారి పేరు :

గురువు గారి పేరు :

ఋషులు (ప్రవర) :

గోత్రము : సూత్రము :

వేద పాఠశాల పేరు :

పుట్టిన ఊరు : పుట్టిన తేది :

చిరునామా : _____

_____

_____

ఫోన్ నెం : మొబైల్ నెం. :

పరీక్ష ఇచ్చే అంశము : ☐ వేదము ☐ ఆగమము ☐ దివ్య ప్రబంధము

పరీక్షా విభాగము : _____ శాఖ : _____

ఇతర వేదము నందు ప్రవేశము కలదా? ☐ కలదు ☐ లేదు

ఉంటే, వాటి వివరములు : _____

ఇంతకు ముందు మరెక్కడైనా పరీక్ష ఇచ్చియున్నారా?

ఉంటే వాటి వివరములు : _____

పైన పొందుపరచిన విషయాలను స్వయముగా వ్రాసి వాస్తవములని తెలియపరచుచున్నాను.

స్థలము : తేది :

గురువుగారి సంతకము తండ్రి /సంరక్షకుని సంతకము అభ్యర్థి సంతకము

శ్రీమన్నారాయణ రామానుజ యతిభ్యోనమ :

జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమి (జీవా)

జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, వేద విశ్వ విద్యాలయము

శ్రీరామనగరము, ముచ్చింతల్ గ్రామం, శంషాబాద్ మండలము, రంగారెడ్డి జిల్లా.

ఫోన్ : 9666646377, 9346262189, 9553549971, 9553549972



శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనములతో నిర్వహించు

వేద పరీక్షా ఆహ్వాన పత్రము

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యులు, ఉభయ వేదాంత ప్రవర్తకాచార్యులు, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారు తమ ఆచార్యులైన శ్రీపెద్ద జీయర్ స్వామివారి తిరునక్షత్రమును (పుట్టినరోజును) పురస్కరించుకొని ప్రతి సంవత్సరము వేదాధ్యయనము పూర్తి చేసిన విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని మనకు విదితమే.

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యులు, సత్య సంకల్పులు, శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి వారు వేద పరిరక్షణకై చేసిన కృషి అనిర్వచణీయము. 1974 నుండి 1979 వరకు 108 స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞములను, చతుర్వేద హవనములను జరిపారు. భారత దేశంలో ఉండే 2500 మంది వేద విద్వాంసులతో రాంలీలా మైదానంలో ఢిల్లీ మహా నగరమందు ప్రపంచ స్థాయిన 1973లో వేద విద్వత్ సమ్మేళనాన్ని నిర్వహించారు. వేదాలలోని ఔన్నత్యాన్ని, అందులోని గొప్పతనాన్ని ఊరూర ప్రచారం చేస్తూ ప్రజలలో వైదిక విశ్వాసాన్ని పెంచారు. అంతేకాక వేద విద్యా వ్యాప్తికై 1976 వ సంవత్సరములో వేద వేదాంగ విద్యాలయాన్ని నెలకొల్పి వేద విద్యను పరిరక్షించారు. ఆ పాఠశాల ఈనాడు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి నేతృత్వంలో అన్ని వేద శాఖలతో విశ్వ విద్యాలయ స్థాయిని సంతరించుకొని, శ్రీపాఞ్చరాత్రాగమము, దివ్యప్రబంధము, శాస్త్రగ్రంధాల అధ్యయనములతోనూ సర్వతోముఖముగ వికసిస్తోంది.

వేదము, శాస్త్రము అధ్యయనము చేసిన పెద్దలను గౌరవించడం తమ బాధ్యతగా భావించిన శ్రీశ్రీశ్రీస్వామి వారు, వారి తిరునక్షత్రాన్ని పురస్కరించుకొని (జన్మదిన సందర్భంగా) **జీయర్ అవార్డు** అనే పురస్కారాన్ని, 1లక్ష రూపాయల నగదుతో సత్కరిస్తున్నారు. అంతేకాక వేద సభలను, వైదిక గోష్ఠులనూ నిర్వహిస్తూ అర్హత కలిగిన వేద విద్వాంసులకు సత్కారాలు చేయడం వైదిక లోకానికి విదితమే. ఎన్నో రకాలుగా వేదపోషణను జరిపిస్తున్న శ్రీశ్రీశ్రీ స్వామి వారు తమ ఆచార్యులైన శ్రీపెద్ద జీయర్ స్వామివారి తిరునక్షత్ర సందర్భంగా (జన్మదిన సందర్భంగా) ప్రతి సంవత్సరము వేదాధ్యయనము పూర్తి చేసిన వారలకు పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణతను అనుసరించి, వారికి యోగ్యతా పత్రము, సంభావనాదికములతో సత్కరించుచున్నారు. ఈ పరీక్షలను నిష్ణాతులైన పరీక్షాధికారులతో అద్భుత స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ సదవకాశాన్ని వైదిక లోకమంతా సద్వినియోగ పరచుకొని విద్యార్థులను ప్రోత్సహించి వేదవేద్యుని కృపకు పాత్రులగుదురుగాక అని కోరుతున్నాము. ఈ పరీక్షలలో పాల్గొనుటకు ఉత్సాహవంతులైన వేద విద్యార్థుల నుండి అభ్యర్థనలను ఆహ్వానించుచున్నాము.

పరీక్షా అంశములు : **ఋగ్వేదము** మూలాన్తము, క్రమాన్తము, ఘనాన్తము.
యజుర్వేదము మూలాన్తము, క్రమాన్తము, ఘనాన్తము.
సామవేదము మూలాన్తము, ఊహాన్తము.
అథర్వవేదము మూలాన్తము (బ్రాహ్మణోపనిషత్తులతో)
శ్రీపాఞ్చరాత్రాగము ఆరాధన, ఉత్సవము, ప్రతిష్ఠాంతము.
దివ్య ప్రబంధము నాలాయిరం, తిరువాయ్‌మొజి.

వయస్సు అర్హత : **మూలాన్తము** 20 సంవత్సరాలలోపు
క్రమాన్తము 23 సంవత్సరాలలోపు
ఘనాన్తము 26 సంవత్సరాలలోపు

వివిధ శాఖలకు పరీక్షా నిర్వహించు తేదీలు:

12.08.2015 (బుధవారం)	ఋగ్వేదం, శుక్ల యజుర్వేదం, మైత్రాయణీయ యజుర్వేదం
13.08.2015 (గురువారం)	కృష్ణయజుర్వేదం, శ్రీపాఞ్చరాత్రాగమం
14.08.2015 (శుక్రవారం)	సామవేదం (కౌథుమ శాఖ), అథర్వవేదం (శౌనక శాఖ), దివ్య ప్రబంధం

పరీక్షా సమయములు: ఉదయం గం॥ 8.30 నుండి 12.30 వరకు
మధ్యాహ్నం గం॥ 2.30 నుండి 5.30 వరకు

పరీక్షా స్థలము : జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమి (జీవా), దివ్య సాకేత ప్రాంగణం, వేద విశ్వ విద్యాలయము, శ్రీరామనగరము, ముచ్చింతల్ గ్రామం, శంషాబాద్ మండలము, రంగారెడ్డి జిల్లా.

ఫోన్ నెంబర్లు : 96666 46377, 93462 62189, 95535 49971, 95535 49972

పరీక్షార్థులకు సూచనలు :

1. పరీక్షార్థులు విధిగా సకాలంలో వచ్చి నిర్వాహకులకు సహకరించవలయును.
2. పరీక్షార్థులు వైదిక వేషధారణలోలేని యడల అర్హత కోల్పోవుదురు.
3. పరీక్షకు వచ్చే అభ్యర్థులకు భోజనాదులు, సాదారణ వసతి సౌకర్యం కల్పించబడును.
4. పరీక్షార్థులు రానుపోను ఖర్చులు వారే భరించవలసియుండును.
5. పరీక్షార్థులు దరఖాస్తు చేయవలెననిన జతపరిచిన దరఖాస్తును జిరాక్స్ ప్రతిని ఉపయోగించవచ్చును.
6. ఈ పరీక్షలకు హాజరు కాగోరు అభ్యర్థులు దరఖాస్తుతో పాటు 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, జన్మ ధృవీకరణ పత్రము నకలు కాపీ, ఇదువరకు ఎక్కడైనా పరీక్ష ఇచ్చి వైదుష్య పత్రమును పొంది ఉంటే దాని నకలు కాపీని కూడా జతపరిచి పంపవలయును. దరఖాస్తులో అంశములను అన్నింటినీ పూరించవలయును.
7. పరీక్షా నిర్వహణ విషయంలో నిర్వాహకులదే తుది నిర్ణయము.
8. అభ్యర్థన పత్రము చేరవలసిన చివరి తేది **02.08.2015**

పరీక్షలలో ఉత్తీర్ణులైన వారి సంభావనాది వివరములు :

వేదములు

1. ఘనాన్తము	ప్రథమశ్రేణి రూ॥ 4,500	ద్వితీయశ్రేణి రూ॥ 4,000
2. క్రమాన్తము	ప్రథమశ్రేణి రూ॥ 3,500	ద్వితీయశ్రేణి రూ॥ 3,000
3. మూలాన్తము	ప్రథమశ్రేణి రూ॥ 2,500	ద్వితీయశ్రేణి రూ॥ 2,000

శ్రీపాఞ్చరాత్రాగమము

1. ఆరాధనాన్తము	ప్రథమశ్రేణి రూ॥ 1,500	ద్వితీయశ్రేణి రూ॥ 1,000
2. ఉత్సవాన్తము	ప్రథమశ్రేణి రూ॥ 2,500	ద్వితీయశ్రేణి రూ॥ 2,000
3. ప్రతిష్ఠాన్తము	ప్రథమశ్రేణి రూ॥ 3,500	ద్వితీయశ్రేణి రూ॥ 3,000

దివ్య ప్రబంధము

1. నాలాయిరము	ప్రథమశ్రేణి రూ॥ 3,500	ద్వితీయశ్రేణి రూ॥ 3,000
2. తిరువాయ్‌మొజి	ప్రథమశ్రేణి రూ॥ 1,500	ద్వితీయశ్రేణి రూ॥ 1,000

ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతాపత్రం, సంభావనాది సత్కారములు
శ్రీశ్రీశ్రీ స్వామివారి శ్రీహస్తాల మీదుగా అంబించబడును.

జై శ్రీమన్నారాయణ!